క్లుప్తంగా

ఇసుక అక్రమ రీచ్‌ల పరిశీలన



తాళ్లగొమ్మూరు వద్ద ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్

బూర్గంపాడు: మండల పరిధిలోని ఇసుక అక్రమ రీచ్‌లను తహసీల్దార్ ఎండి.ముజాహిద్ శనివారం పరిశీలించారు. తాళ్లగొమ్మూరు, పాత గొమ్మూరు, మోతె, ఇరవెండి, సారపాక లకు సమీపంలోని గోదావరి ఇసుక అక్రమ రీచ్‌లను ఆయన పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. కంద కాలు తవ్వించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేయాలన్నారు. కందకాలను పూడ్చి ఇసు కను అక్రమంగా తరలిస్తే వారిని గుర్తించి పీపీ డీఏ కేసులు నమోదు చేయాలన్నారు.ఆయన వెంట ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు విద్యార్థులు

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని త్రివేణి పాఠ శాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీ లకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. పదో తరగతి చదువుతున్న పారెల్లి భవ్యశ్రీ, ఏడో తరగతి చదువుతున్న ఎస్.నిఖిల్ సాయి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు బాబురావు, విమలాదేవి, నరేష్, సందీప్, నాగలక్ష్మిలు అభినందించారు.

విద్యార్థినికి అభినందన

దమ్మపేట: జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన దమ్మపేట విద్యార్థినిని సెయింట్ మెరీస్ పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతిని ధులు, నాయకులు శనివారం అభినందిం చారు. గత నెల జనవరి 28న ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ పోటీల్లో దమ్మపేట గ్రామంలోని సెయింట్ మెరీస్ పాఠ శాలలో 9వ తరగతి చదువుతున్న నిస్సీ జిల్లా లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భం గా శుక్రవారం ఇండియన్ బ్రిలియంట్ ఒలంపి యాడ్ వారి ఆధ్వర్యంలో, ఖమ్మంలో విద్యార్థిని నిస్సీకి నగదు బహుమతితో పాటుగా జ్ఞాపి కను అందజేశారు.

వాలీబాల్ పోటీలు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠ శాల ఆవరణలో 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను శనివారం సెకండ్ ఇన్‌కమాండెంట్ ప్రీతా ప్రారంభిం చారు. 141 సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గౌరారం,రేగుబల్లి, ఏకలవ్య, కస్తూర్బా పాఠశాలలకు చెందిన బాలికలకు వాలీబాల్ పోటీలను నిర్వహిస్తు న్నారు. పోటీలను ప్రారంభించిన అనంతరం ప్రీతా.సి మాట్లాడుతూ.. బాలికలు అన్ని రం గాలలో రాణించాలని చదువుతో పాటు క్రీడా పోటీల్లో రాణించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో సీఆర్పీఎఫ్ డీఎస్పీ రేవతి, సీఐ అశోక్, పాఠశాల హెచ్‌యం ధనసరి నాగమణి, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ఆటో స్టాండ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ అన్నారు. శనివారం 15 ఆటో యూనియన్ల నాయకులతో ప్రత్యేకం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్క ఆటో స్టాండ్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిం చారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. లైసెన్సు లు లేకుండా ఆటోలు నడిపితే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామన్నారు. కార్యక్ర మంలో ట్రాఫిక్ ఏఎస్సైలు, సిబ్బంది. ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన నాయకులు

మణుగూరురూరల్: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మణుగూరు డీఎస్పీ వంగ రవీంద ర్‌రెడ్డిని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధు లు, ప్రజాసంఘాల బాధ్యులు శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాల తో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీని కలిసిన వారిలో వైఎస్ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పీరినాకి నవీన్, మాజీ ఉపసర్పంచ్ పుచ్చ కాయల శంకర్, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వర రావు, కాంగ్రెస్ నాయకులు దొబ్బల వెంక టప్పయ్య, సామా శ్రీనివాస్‌రెడ్డి, గాండ్ల సురేష్, గౌస్ పాషా, డీఎస్‌సీ వెంకన్న, వట్టి వెం కటరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

ఈ దారి ముందుకు సాగేనా?

- రహదారి సౌకర్యం లేక గిరిజనుల అవస్థలు
- అటవీ అనుమతులు లేక నిలిచిన పనులు
- నేడు జిల్లాకు రానున్న మంత్రులు దృష్టి సారిస్తే మేలు



గొందిగూడెం-ఎలకలగూడెం రహదారి

అశ్వాపురం: మారుమూల గిరిజన గ్రామాలు, గూడెంలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని ప్రభు త్వాలు చెబుతున్నా.. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా.. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి కల నెరవేరడం లేదు. మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన మను బోతులగూడెం గ్రామానికి కనీస రహదారి సౌక ర్యం లేక గిరిజనులు, వలస ఆదివాసీలు ఎన్నో ఏళ్ల గా నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై ఎన్నో ఏళ్లుగా పాలకులకు విన్నవిస్తూనే ఉన్నారు. ఇటీవల సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి గిరిజన గ్రామం, గూడెంకు రహదారి సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. అం దులోనూ నేడు భద్రాచలంలో ఐటీడీఏ కార్యాల యంలో గవర్నింగ్ బాడీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగే శ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొనను న్నారు. ఈ నేపథ్యంలో నడుమ మంత్రులు రహ దారి నిర్మాణంపై దృష్టి సారించాలని గిరిజనులు కోరుతున్నారు.

ఏడాది క్రితం శంకుస్థాపన..

ఎన్నో ఏళ్ల కనీస రహదారి సౌకర్యం లేక కనీస సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులు పడు తున్న మండల పరిధిలోని మనుబోతులగూడెం, వేములూరు గ్రామాలకు రహదారి నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఏడాది క్రితమే రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం గొందిగూడెం నుండి ఎలకలగూడెం రహదారికి రూ.2 కోట్లు, ఎలకలగూడెం నుండి మనుబోతులగూడెం రహదారికి, కల్వర్టులు, వంతె నల నిర్మాణాలకు రూ.10 కోట్లు మంజూరు చేశారు. రహదారి పనులకు గత ఏడాది ఫిబ్రవరి 21న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. గొం దిగూడెం నుంచి ఎలకలగూడెం వరకు రూ.2 కోట్లతో రహదారి పనులు చేపట్టారు. రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. రహదారి నిర్మాణంపై అధికారులు దృష్టి సారించకపోవడం తో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రహదారి పనులు ముం దుకు సాగడం లేదు.

అటవీ అనుమతులే ఆటంకం..

ఎలకలగూడెం నుంచి మనుబోతులగూడెం వరకు రహదారి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు కావాల్సి ఉంది. వేములూరు, మనుబోతులగూడెం గ్రామాలు మారుమూల దట్టమైన అటవీ ప్రాంతం లో ఉండటంతో అటవీ శాఖ అనుమతులు లేక రహ దారి పనులు నిలిచాయి. రహదారితో పాటు మార్గ మధ్యలో 2 భారీ వంతెనలు, 2 స్లాబ్ కల్వర్టులు, 15 కల్వర్టులు నిర్మించాల్సి ఉంది. రహదారి నిర్మా ణానికి 1 హెక్టార్ వరకు జిల్లా కలెక్టర్ స్థాయిలో అటవీ అనుమతులకు సంబంధించి ఐటీడీఏ పీఓ ద్వారా అటవీ అనుమతుల కోసం ఫారెస్ట్ అధికారు లకు అనుమతుల కోసం పంపగా అటవీ శాఖ వారు తిరస్కరించినట్లు సమాచారం. కనీస రహ దారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న గిరిజను లకు అటవీ శాఖ అనుమతులు లేక రహదారికి మోక్షం కలగడం లేదు. వర్షాకాలంలో కనీస రహ దారి లేక గిరిజనులు కనీస సదుపాయాలు లేక ఇబ్బంది పడతారు. జిల్లాకు వస్తున్న మంత్రులు, కలెక్టర్, ఐటీడీఏ పీఓ, స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు ప్రత్యేక చొరవ చూపాలని, రహదారి నిర్మాణానికి అటవీ అనుమతులు తొలగించాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు.

అటవీ శాఖ అనుమతులు లేవు..



గొందిగూడెం నుంచి ఎలకల గూడెం వరకు రూ.2 కోట్లతో రహదారి పనులు జరుగుతు న్నాయి. ఎలకలగూడెం నుంచి మనుబోతులగూడెం వరకు రహదారికి అటవీ శాఖ అనుమతులు లేక రహదారి పనులు చేపట్టలేదు. అటవీ అనుమతుల కోసం నివేదించగా తిరస్కరించారు. అనుమతులు వస్తే రహదారి పనులు చేపడతాం.

– ప్రసాద్, ఐటీడీఏ ఏఈ

ఏజెన్సీలో అప్రమత్తంగా ఉండాలి



గుండాల పోలీస్ స్టేషన్‌లో పరిశీలిస్తున్న డీఎస్పీ భానుచంద్

గుండాల: ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసులు ఎప్పటిక ప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఇల్లెందు డీఎస్పీ భానుచంద్ అన్నారు. ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన ఆయన.. శనివారం గుండాల, కొమరారం, ఆళ్లపలి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శిం చారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు చేపట్టాలని సూచించారు. నక్సల్స్‌పై దృష్టి సారించాలని, గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు వస్తే సమాచారం అందించేలా గ్రామస్తులకు అవ గాహన కల్పించాలని సూచించారు. అనుమానితు లను అదుపులోకి తీసుకుని విచారించాలని అన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్‌పై దృష్టి సారించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో క్రైం వివ రాలను, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వాహనాలకు లైసెన్సులు, డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. గుం డాల మీదుగా మేడారం వెళ్లే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే సహకరించాలని అన్నారు. గ్రామాల్లో నిత్యం గొడవలు జరగకుండా చూడా లని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేదిశగా పోలీసులు ప్రజలకు సహకరించాలని కోరారు. అనంతరం సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట సీఐ రవీందర్, ఎస్సైలు రాజశేఖర్, సోమేశ్వర్, రతీష్‌లు ఉన్నారు.

వనదర్శిని క్షేత్ర పర్యటన

అశ్వాపురం: మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొందిగూడెం గ్రామంలో శీతాకాల శిబిరంలో భాగంగా శనివారం ఎన్ఎస్ఎస్ వలం టీర్లు వనదర్శిని క్షేత్ర పర్యటన చేశారు. మండలం లో కాకతీయుల కాలంగా ప్రసిద్ధి గాంచిన తుమ్మల చెరువును సందర్శించారు. తుమ్మలచెరువు చరిత్ర, ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. భద్రాచలం క్రాస్ రోడ్డు వద్ద ఐటీసీ పీఎస్‌పీడీ నర్సరీని, ఐటీసీ సమీపంలోని పల్లె ప్రకృతి వనాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందం సందర్శించారు. అటవీ శాఖ అధికారులు మొక్కల పెంపకంపై వివరించారు. అనంతరం ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌ను సందర్శిం చారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ చెంగల్‌రావు ఐటీ సీ ప్లాంటులో పేపర్ తయారీ విధానం వివరిం చారు. ఐటీసీ ఏజీఎంకు డిగ్రీ కళాశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో వైద్య శిబిరం

చర్లరూరల్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. చర్ల సీహెచ్ సీ డాక్టర్ బి.సాయి వర్ధన్ ఆధ్వర్యంలో వైద్య పరీక్ష లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరాలు ఉన్న వారి రక్త నమూనాలను సేకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వైరల్ జ్వరాలు అధికంగా వస్తున్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా చూసు కోవాలన్నారు. జ్వరాలు వచ్చిన వెంటనే చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని వివరించారు. కూలర్లలో ఉండే నీటిని మార్చుకోవాలని తెలిపారు. గుమ్మాలకు, కిటికీలకు జాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ రామకృష్ణ, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అశ్వాపురం: సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సుజాత



గుండాల: అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

గుండాల: మండలంలో వివిధ పాఠశాలలో చేప ట్టబోయే అభివృద్ధి పనులలో నాణ్యతతో చేయా లని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జెడ్పీటీసీ కొమరం హనుమంతరావు అన్నారు. మండల పరిషత్ నిధులతో పలు గ్రామాల్లోని పాఠశాలల్లో శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని పాతూరు, రామానుజగూడెం, రాఘవపురం, మర్కోడు పెద్దూరు, గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో తాగునీటి సౌకర్యం, పాఠశాల్లో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, ఎంపీ ఓ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాఘవపురం ఎం పీటీసీ కల్తి సత్యవతి, పీహెచ్‌సీ డాక్టర్ రేవంత్, కాం గ్రెస్ పార్టీ నాయకులు పడిగ సమ్మయ్య, సుతారి కృ ష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారావు, వూకే కిషోర్ బాబు, గోగ్గల కాంత్, ఇనుముల ఇందు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండలంలో 24 గ్రామ పంచాయ తీల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యల సహకారం తో దశల వారిగా రహదారుల నిర్మాణాలకు కృషి చేస్తామని ఎంపీపీ ముత్తినేని సుజాత అన్నారు. పిన పాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంజూరు చేసిన స్పెషల్ గ్రాంట్ ద్వారా మండల పరిధిలోని గొందిగూడెం, జగ్గారం, కట్టంవారిగూడెం గ్రామ పంచాయతీలలో సీసీరోడ్ల నిర్మాణాలకు శనివారం ఎంపీపీ సుజాత శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, ఏఈ చక్రధరాచారి, జిల్లా, మండల కో ఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దిన్, ఎస్‌కే.ఖదీర్, ఎంపీటీసీలు కమటం నరేష్, ఏనిక రవి, మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజేందర్



కరకగూడెం: మండల ఎస్సైగా ఏ.రాజేందర్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్య తలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..ప్రజలకు పోలీసులకు మధ్య దూరం తగ్గించి అంకితభావంతో సేవలు అందిస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా మండల వాసు లు ఎటువంటి సమస్యలు ఉన్నా తనను నేరు గా కలవాలని కోరారు. మండలంలో శాంతిభ ద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం,ఇసుక తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం పోలీసు సిబ్బం ది నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

మణుగూరుటౌన్: సురక్షా బస్టాండ్ నుంచి మేడారంకు వెళ్లే ప్రత్యేక బస్సులను నేడు పిన పాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ డీఎం టి.స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు నుంచి పెద్దలకు రూ.210, పిల్లలకు రూ.110, మంగపేట నుం చి పెద్దలకు 110, పిల్లలకు 70గా టికెట్ ధర ఉన్నట్లు పేర్కొన్నారు. తొలిరోజు ఐదు బస్సు లు అందుబాటులో ఉంచి భక్తుల రద్దీని బట్టి మంగళవారం నుంచి 30 బస్సులు అందు బాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మేడారం వెళ్లే భక్తులు ఆర్టీసీ కల్పించిన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ప్రమాద రహిత ప్రయాణం చేయాలన్నారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని శ్రీదేవి, భూదేవి సమేత బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శనివారం ఘనంగా జరిపించారు. స్వామి వారికి ఉదయం పంచామృత అభిషే , అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చ కుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యా ణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామి వారి కల్యాణం అనం తరం భక్తులకు అన్నప్రసాదాలను అందజే శారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

సీఎంకు వ్యాయామ ఉపాధ్యాయుల వినతి

దమ్మపేట: వ్యాయామ ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ.. అశ్వారావు పేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, వ్యాయామ ఉపా ధ్యాయుల రాష్ట్ర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యా దపూర్వకంగా కలసిన వ్యాయామ ఉపాధ్యా యుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి, ఎమ్మెల్యే జారే సమక్షంలో సీఎంకు వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై విన్నవించారు.

అక్రమ రవాణాపై చర్యలు



మోరంపల్లిబంజర చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ మంగీలాల్

బూర్గంపాడు: ఇసుక, మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఆర్డీఓ మం గీలాల్ హెచ్చరించారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు మోరంపల్లిబంజరలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను శనివారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎవరైనా కేసులు పెట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, బూర్గంపాడు తహ సీల్దార్ ఎండి.ముజాహిద్, ఎస్సై సుమన్‌లు కూడా మోరంపల్లి బంజరలోని చెక్‌పోస్ట్‌ను శనివారం పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచ నలు చేశారు. డీటీ రాంనరేష్, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావులు ఉన్నారు.

పల్స్ పోలియోకు సిద్ధం



అశ్వారావుపేటరూరల్: ఏర్పాట్లలో పీహెచ్‌సీ వైద్యుడు రాందాస్ నాయక్, సిబ్బంది

మణుగూరురూరల్: మండల వ్యాప్తంగా మార్చి 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివ కుమార్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. జాతీయ నిరోధక టీకా కార్యక్రమంలో మార్చి 3న పల్స్ పోలియోను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మండల పరిదిలో ఐదు రూట్లలో 48 బూత్‌లలో 178 ఏఎన్ఎం, అంగన్ వాడీలు, ఆశాకార్యకర్తలతో కూడిన సిబ్బందితో ఈ కార్యక్రమం జరగనుందన్నారు. సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిస రిగా పోలియో చుక్కలు వేయించాలని సూచిం చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ నిశాం త్‌రావు, సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, పీహెచ్ఎన్ సత్తెమ్మ, సూపర్‌వైజర్ జానకి, పుష్ప, రాంప్రసాద్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి..

అశ్వారావుపేటరూరల్: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించే పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యులు రాందాస్ నాయక్ కోరారు. శనివారం మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీ ఆవర ణలో వైద్య సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఇప్పటి నుంచి సబ్ సెంటర్ల పరిధిలో 5 ఏళ్లలోపు చిన్నారు లను గుర్తించాలని అన్నారు. ముఖ్యంగా వలస వచ్చే వారి కుటుంబాల్లో ఉండే చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టి వివరాలను నమోదు చేసు కోవాలని సూచించారు. వందశాతం చుక్కల మం దు వేసేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెం కటేశ్వరరావు, సిబ్బంది శ్రీనివాసరావు, రాజు, సత్య నారాయణ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు అభినందనల వెల్లువ



కరకగూడెం: తహసీల్దార్ నరేష్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరకగూడెం: మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన చందా నరేష్‌ను శనివారం ఆదివాసీ టీచర్ అసోసియేషన్, కాంగ్రెస్ నాయకు లు వేర్వేరుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాతంలో ఆద ర్శవంతమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమాల్లో టీచర్స్ అసోసి యేషన్ మండల అధ్యక్షుడు మలకం కుమారస్వా మి, ప్రధాన కార్యదర్శి పోలెబోయిన మోహన్ రావు, ఉపాధ్యక్షుడు ముక్తి సీతారాములు, ఉపాధ్యా యులు జవ్వాజి సారయ్య, పోలెబోయిన గంగ రాజు, సీఆర్పీ జయబాబు, కాంగ్రెస్, పొంగులేటి, పాయం యువసేన నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చర్ల: నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపర మైన చర్యలు తప్పవని చర్ల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పె క్టర్ రాజువర్మ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు చేపట్టిన అనం తరం తొలిసారిగా ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. మైనర్లకు ద్విచక్రవాహ నాలను ఇవ్వడం, త్రిబుల్ రైడింగ్ రైడింగ్ చేయడం, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను ఎక్కించడం, రహదార్లపై అడ్డంగా వాహనాలను నిలపడం, రోడ్డు ఆక్రమించి రాకపోక లకు ఇబ్బందులు కలిగేలా వ్యాపార వాణిజ్య సము దాయాలను ఏర్పాటు చేయడం వంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. శాం తిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలు

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యక్రమాలు ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్నిచోట్ల వృద్ధాశ్ర మాల్లో పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. తెలంగాణతల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెం దిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్య ర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్త లు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



అన్నపురెడ్డిపల్లి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అశ్వాపురం: వృద్ధాశ్రమంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు..



భద్రాచలంటౌన్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బూర్గంపాడు: సారపాకలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..